www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం 06, మే 2026



# 48 గంటల్లో బ్యాంకు ఖాతాలో నగదు జమ

## వేగిరంగా ధాన్యం కొనుగోళ్లు

### రాష్ట్ర ఆహార పౌర సరఫరాల కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు 48 గంటల లోపు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయుటకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని విసి హాల్ నందు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న వరి ధాన్యం మిగతా 2లో..








# వరిగడ్డితో బయో గ్యాస్ ఉత్పత్తి

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి:**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వరిగడ్డితో బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం రంగంలో సరికొత్త విప్లవానికి శ్రీకారం చుట్టిందని భట్టి విక్రమార్క చెప్పారు.

మంగళవారం సిరిసిల్లా జిల్లా గంభీరావు పేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి భూమి పూజ చేశారు. సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి నియోజక వర్గంలోని 11 ప్రాంతాలలో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33కేవీ సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ వరిగడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను ప్రజా ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయోగ్యాస్ ప్లాంట్‌లకు సరఫరా చేయాలని కోరారు. మిగతా 2లో..



# ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- యువత భవితకు చోటు
- హైదరాబాద్‌తో పాటు స్థానిక కంపెనీల్లోనూ ప్రాధాన్యం
- మెగా జాబ్ మేళా సక్సెస్
- కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో మూడు నెలలకోసారి జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో మంగళవారం నిర్వహించిన మిగతా 2లో..




# డబుల్ ఇళ్లకు ముహూర్తం ఫిక్స్

### మౌళిక వసతులు కల్పించాలి : కలెక్టర్ చంద్ర శేఖర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామ పంచాయతీ శివారులో నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవానికి అవసర అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన గుమస్తాల కాలనీలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీకి వచ్చే ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చెత్తా, చెదారం, చెట్ల తొలగింపుతో పాటు, రోడ్డును డోజర్‌తో గుంతలు పూడ్చి సమాంతరం చేయాలని మున్సిపల్ మిగతా 5లో..

# తాగునీటి ఇబ్బందులు తలెత్తొద్దు

- పైప్ లైన్ మరమ్మత్తులు చేపట్టాలి
- సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి
- మహబూబ్ నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- అధికారులు వెంటనే స్పందించాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:**

వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్య నివారణకు గ్రామ సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, మిషన్ భగీరథ అధికారులు, మండల జిల్లా అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయాలని, ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ మరమ్మత్తు పనులు త్వరితగతిన చేపట్టి నీటి సరఫరా నిరంతరాయంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం మిగతా 2లో..

# తాగునీటి ఇబ్బందులు తలెత్తొద్దు

(మొదటి పేజీ తరువాయి)

దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై గ్రామ సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు, మండల, జిల్లా అధికారులతో దేవరకద్ర శాసన సభ్యులు జి .మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గంలోనీ గ్రామాలలో త్రాగునీటి సమస్య, గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఇతర సమస్యల పై సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్యల సత్వర పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మిషన్ భగీరథ అధికారులకు ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రభుత్వ అధికారులతో నేరుగా మాట్లాడి గ్రామాలలో సమస్యలను పరిష్కరించుకునే వేదికగా ఈ సమీక్ష సమావేశం నిర్వహించామని తెలిపారు.

ఈ సందర్భంగా తాగునీరు, విద్యుత్ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, డ్రైనేజ్ పనులు, సి.సి రోడ్లు, పాఠశాలలకు కాంపౌండ్ గోడాడలు, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు, పింఛన్ల పంపిణీ, వంటి పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు.

గ్రామాల్లో ఉన్న సమస్యలను, గ్రామ స్థాయిలో పరిష్కారం దొరకనప్పుడు మండల, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి ప్రయత్నించాలని అన్నారు.

కొంతమంది అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదని, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఎన్ని సార్లు ఫోన్లు చేసిన స్పందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ను కోరారు. అధికారులు ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. స్థానికంగా పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సర్పంచులకు సూచించారు.

గ్రామాల్లోలో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే వంద ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, అలాగే గ్రామాభివృద్ధికి సంబంధించి మొదటి దశలో సి.సి రోడ్లులు, డ్రైనేజ్ లు, బీటీ రోడ్లు మంజూరు చేశామని, వాటిని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. రెండో దశలో మిగిలిన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు అధికారులు సర్పంచ్లు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఈనెల మే 7న గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లో ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులతో,జిల్లా కలెక్టర్ లతో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యలపై నిర్వహించే సమావేశం చర్చిస్తారని తెలిపారు. మొదటి దశలో దేవరకద్ర నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు అయినట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు వేగంగా నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

### సమన్వయంతోనే సమస్యల పరిష్కారం

### కలెక్టర్ ఖుష్బూ గుప్తా

గ్రామాల్లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు. ఇటీవల నిర్వహించిన సమావేశంలో సర్పంచులతో కలిసి గ్రామ సమస్యలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా పలువురు సర్పంచులు తమ గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజ్, సిసి రోడ్లు, పాఠశాల ప్రహరీ గోడలు, అంగన్వాడీ భవనాలు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ప్రతి గ్రామాన్ని సందర్శించడం సాధ్యం కాకపోయినా, ఇలాంటి సమావేశాల ద్వారా సమస్యలను తెలుసుకోవడం సులభమవుతుందని పేర్కొన్నారు. కొన్ని సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కరించవచ్చని,



మరికొన్ని మండల మరియు జిల్లా స్థాయిలో పరిష్కరించాల్సి ఉంటుందని వివరించారు.

సర్పంచులు ప్రజలకు దగ్గరగా ఉంటారని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. అధికారులను సంప్రదించినప్పుడు స్పందించి తగిన మార్గదర్శనం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలపై అధికారులు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.

గ్రామపంచాయతీలకు లభ్యమవుతున్న 15వ ఆర్థిక సంఘం నిధులను సమర్థంగా వినియోగించి తాగునీరు, డ్రైనేజ్ వంటి అత్యవసర పనులను చేపట్టాలని సూచించారు. ఈ నిధులతో గ్రామ స్థాయిలోనే అనేక సమస్యలను పరిష్కరించవచ్చని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యలను ఎంపీడీవోలు ద్వారా పంపితే త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. సంబంధిత ఫైళ్లను వెంటనే పీడీ హౌసింగ్‌కు పంపాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో మల్టీపర్పస్ వర్కర్ల నియామకంపై త్వరలో నిర్ణయం తీసుకుని ప్రతి గ్రామపంచాయతీకి ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న గ్రామాల్లో మిషన్ భగీరథ అధికారులతో కలిసి తక్షణ చర్యలు చేపడతామని చెప్పారు.

మిషన్ భగీరథ మరియు విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సమావేశం అనంతరం అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలపై దిశానిర్దేశం చేస్తామని కలెక్టర్ తెలిపారు.

### సర్పంచుల వినతి

సర్పంచులు తమ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వివరంగా ప్రస్తావించారు. ముఖ్యంగా గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీటి సమస్యను పరిష్కరించేందుకు కొత్త బోర్లు త్రవ్వించాలని, ఇప్పటికే ఉన్న బోర్లను మరమ్మతు చేయాలని కోరారు. అదనంగా, కొన్ని గ్రామాలకు కొత్త ఓవర్ హెడ్ ట్యాంకులు అవసరమని, ప్రస్తుతం ఉపయోగిస్తున్న పైపులు పాతబడిపోయాయని, వాటిని తొలగించి పెద్ద వ్యాసం (డయా) గల పైపులను అమర్చాలని సూచించారు. దీనిపై మిషన్ భగీరథ అధికారులు స్పందిస్తూ, ఎక్కువ గ్రామాల్లో నీటి సరఫరా కొనసాగుతోందని, అయితే ఎత్తైన ప్రాంతాల్లో ఉన్న కొన్ని గ్రామాల్లో నీటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఆ సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ ఇతర మున్సిపాలిటీలతో పోల్చితే తమ ప్రాంతంలో ఆస్తి పన్ను అధికంగా వసూలు చేస్తున్నారని, వెంటనే తగ్గించాలని కోరారు. అలాగే జాతీయ రహదారి పరిధిలో ఉన్న డివైడర్లు, డ్రైనేజీలను తక్షణమే మరమ్మతు చేయాలని సూచించారు.

జానంపేట సర్పంచ్ మాట్లాడుతూ బొక్కల ఫ్యాక్టరీ నుంచి వస్తున్న దుర్గంధం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జెవెల్ బి హరిప్రియ, భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ బాలకోటి, దేవరకద్ర మున్సిపల్ ఛైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, దేవరకద్ర మార్కెట్ కమిటీ ఛైర్మన్ కథలప్ప, గ్రామ సర్పంచులు, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరిగడ్డితో బయో గ్యాస్ ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

### ప్రాణహిత - చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

సుమారు 16 లక్షల ఎకరాలకు సాగు నీరందించి సస్యశామలం చేసేందుకు రూపొందించిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టులు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో సుమారు 16 లక్షల ఎకరాలకు సాగు నీరందించి సస్యశామలం చేసేందుకు రూపొందించిన ప్రాణహిత – చేవేళ్ల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించే విషయం కేంద్రం తాత్సారం చేయడం తగదన్నారు.తెలంగాణలో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్ ప్రధానమైనదని, ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిన కేంద్రం తాత్సారం చేయడం తగదన్నారు. రాష్ట్ర విభజన చట్టం మేరకైనా ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వ లని ఆయన ప్రధాని నరేంద్ర మోదీని కోరారు.

### పంటల మార్పిడితో అధిక దిగుబడి

పంట మార్పిడి విధానంతోనే దిగుబడులతోనే అధిక ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని ఉప ముఖ్యమంత్రి అన్నారు. పంటల మార్పడిపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానమే ఏకైకమ మార్గమని ఆయన పేర్కొన్నారు. వరి సాగుపైననే కాకుండా అధిక ఆదాయం పొందే ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ రైతులు దృష్టి పెట్టాలన్నారు.

### రాష్ట్రం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోవాలి

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా పెద్ద మొత్తంలో సేకరిస్తున్నామని, రాష్టం సేకరించిన ధాన్యానంతా కేంద్రం తీసుకోవాలని భట్టి కోరారు. రైతులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశం వారి పండించిన ప్రతి గింజను కొంటూ మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మద్దతు ధరను కూడా ప్రభుత్వం పెంచిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గణనీయంగా పెరిగిన ఉత్పత్తులన్నింటిని రాష్ట్రాల ద్వారా కేంద్రం సేకరించాలన్నారు.

కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ తోపాటు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి.గితే, టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్లు నాగుల సత్యనారాయణ గౌడ్, సత్తు మల్లేశం, ఎస్పీ మహేష్ బి గితే, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రాచారి, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, సర్పంచ్ మల్లుగారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. జాబ్ మేళా నిర్వహణ తీరుపై అధికారులను వివరాల లను తెలుసుకున్నారు. ఎంతమంది యువతీ యువకులు వచ్చారు. ఏ కంపెనీ అవకాశం కల్పించారని ఆరా తీశారు. వసతుల కల్పనపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. కరీంనగర్ జిల్లాలో ఉద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడుతామని జిల్లా తెలిపారు.

“మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన”

“పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగ యువత”

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జాబ్ మేళాను అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలర్లు, తాగునీటి వసతి కల్పించగా, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టి అభ్యర్థులకు ఉపశమనం కల్పించారు. ఈ జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు కరీంనగర్‌కు చెందిన స్థానిక కంపెనీలు కూడా పాల్గొన్నాయి. ఐటీ, నాన్–ఐటీ, హెల్త్‌కేర్, ఆర్గానిక్, డైరీ, అగ్రికల్చర్ తదితర రంగాలకు చెందిన సుమారు 90 కంపెనీలు నియామక ప్రక్రియను నిర్వహించాయి. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి దాదాపు 3,000 మంది యువతీ యువకులు హాజరుకాగా, వారిలో 997 మంది వివిధ ఉద్యోగాలకు ప్రాథమికంగా ఎంపికయ్యారు. మరో 478 మందిని వివిధ కంపెనీలు తక్షణమే ఉద్యోగాలకు ఎంపిక చేయగా, త్వరలో వారికి నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. మహేశ్వర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతిరావు, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, పరిశ్రమల శాఖ జీఎం సాల్మన్ రాజు, పీడీ మెప్మా స్వరూపరాణి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తదితర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 48 గంటల్లో బ్యాంకు ఖాతాలో నగదు జమ

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోలు ప్రక్రియ, పిపిసి కేంద్రాల నిర్వహణ, ధాన్యం నిల్వలు, రవాణా, మిల్లింగ్ మరియు సంబంధిత ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అకాల వర్షాలు వస్తున్నందువల్ల పిపిసి కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. అందుకు అవసరమైన లారీల కొరత లేకుండా చూసుకోవాలని, అవసరమైతే అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పిపిసి కేంద్రాల నుండి ధాన్యం తరలింపు, ట్యాగింగ్, అప్‌డేట్లు తదితర సమాచారాన్ని రియల్ టైమ్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమాల పురోగతిని కమిషనర్ కి వివరించి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు,జిల్లా మేనేజర్ శ్రీధర్ రెడ్డి ప్యాడి కొనుగోలు, నిల్వ,తరలింపు మరియు మిల్లింగ్ ఏర్పాట్లపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ,అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ కొండల్ రావు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం శ్రీధర్ రెడ్డి, డిసిఓ ప్రవీణ్, డిఎంఓ నాగేశ్వర శర్మ, తహసిల్దార్ కృష్ణయ్య, రైతులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్‌ను సమగ్రంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను సమగ్రంగా పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీల్‌ను అధికారికంగా తెరిచి, అందులో భద్రపరిచిన ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు తదితర ఎన్నికల సామాగ్రిని గదుల వారీగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల సామాగ్రి రవాణా, నిల్వ, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీసీటీవీ పర్యవేక్షణను పెంచడంతో



పాటు పరికరాల మెయింటెనెన్స్‌ను సకాలంలో నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రౌండ్-ది-క్లాక్ భద్రత, సిబ్బంది నియామకం, పర్యవేక్షణ వ్యవస్థలను కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు స్పష్టం చేసినారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రవికుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిజెపి నాగేంద్ర గౌడ్ బిఆర్ఎస్ వెంకటయ్య వైఎస్ఆర్సిపి యం.డి.హుస్సేన్ బీఎస్పీ రామకృష్ణ సిపిఐ శివ శంకర్ టిడిపి బాలకృష్ణ తదితరులుసిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాయల పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు పుట్టినరోజు వేడుకల్ని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నాయకులు కేకు మిఠాయిలు పంచారు. వ్యవసాయ మార్కెట్ కిమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కేకు కట్ చేశారు. రాయల నాయకత్వంలో కాంగ్రెస్ మరింత వృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నూతన గోదాములు నిర్మిస్తూ సంస్థను పటిష్ఠ పరుస్తున్నారని నాయకులు కొనియాడారు.ప్రజానేత రాయల నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా స్థానిక మహిళలు నృత్యం చేస్తూ సంబురాల్లో పాల్గొన్నారు. రాయల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి



జెర్రిపోతుల అంజనీ ఎస్సి సెల్ అద్యక్షులు బొడ్డు బొంద్దయ్య రేగురీ వాసవి జెర్రిపోతుల సత్యనారాయణ రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు మామిడి వెంకన్న దోసపాటి శేఖర్ పలపటి సురేష్ బాబు రెడ్డి అదం మస్తాన్ గుడ్డిబోయిన వెంకటేశ్వర్లు గొలుసు పవన్ సోమనబోయిన సాయి నవీన్ గట్టిగొండ్ల విజయ్ సైదులు నోషిన్ లక్ష్మయ్య వడ్డే జగన్గండు జానయ్య రాయపూడి రోహిత్ మన్నే నరేష్,కోడిరేకుల వినోద్ ఊటుకూరి రమేష్ చీరాల అంజి బాబు నాగేశ్వరరావు రమేష్ కొమనబోయిన సీత పసుపులేటి ఉపేందర్ మెల్లచెరువు నాగేశ్వరరావు అనంతు సత్యనారాయణ మారుతి వెంకట రామయ్య బచలకూరి నాగేశ్వరరావు కొత్తపల్లి వెంకటేశ్వర రావు షేక్ మహమ్మద్ పాషా మారుతి భారత్ కుమార్ షేక్ శిలర్ కొత్తపల్లి సాయి బచ్చలకూరి వంశీ వివిధ గ్రామ సర్పంచులు వార్డు మెంబర్లు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దర్శించుకున్న

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు గ్రామాల్లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మంగళవారం ఉదయం 6 గంటలకే ఊర్కొండ మండల పరిధిలోని ఉరుకొండపేట, ముచ్చర్లపల్లి గ్రామాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సందర్శించారు.

ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణాల పురోగతి, నాణ్యత, ప్రభుత్వ నిబంధనల అమలు తదితర అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు.

ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సొంత ఇంటి కలను నిజం చేసుకోవాలని సూచించారు. పనులను ఆలస్యం చేయకుండా వేగంగా పూర్తి చేయాలని, నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్థానిక అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులను దశల వారీగా ఆధార్ లింక్ చేసిన బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు త్వరగా గృహప్రవేశాలు చేసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు.

అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, చెత్త నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామం పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో చెత్త పేరుకుపోకుండా క్రమం తప్పకుండా శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన పెంచాలని సూచించారు.

ముచ్చర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్‌కు అక్కడి గ్రామస్తులు పలు సమస్యలను వివరించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల లోపం, మరమ్మత్తుల అవసరం వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిపై వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.

అంతకుముందు గ్రామ సందర్శనలో భాగంగా ఊరుకొండపేటలోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని కలెక్టర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. జిల్లా కలెక్టర్ కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వెంట పిడి హౌసింగ్ సంగప్ప, తాహసిల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## హుస్సేన్ బి వర్ధంతి సందర్భంగా వికలాంగులకు అన్నదానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర నూర్ భాష దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ మాతృమూర్తి షేక్ హుస్సేన్ బి మూడో వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు ఇల్లందు రోడ్డులోని మదర్ థెరిసా మానసిక వికలాంగుల అనాథాశ్రమంలో వికలాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉష సంఘం అధికార ప్రతినిధి అన్వర్ పాషా నగర అధ్యక్షులు అన్వర్ పాషా జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ వలి రియల్ ఎస్టేట్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### 1,00,000/- ( ఒక లక్ష) దేవాలయ అభివృద్ధికి సహాయం..

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలం,ఎల్లికల్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,ఈ సందర్భంగా..గత పర్యటనలో ఇచ్చిన హామీని మేరకు రూపాయలు. 1,00,000/- వ్యయంతో దేవాలయానికి అవసరమైన పెయింటింగ్ పనులు పూర్తి చేసి ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించిన సుంకిరెడ్డి గారికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, అమ్మవారి ఆశీస్సులతో సుంకిరెడ్డి గారు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలుపుతూ,వారికి ఎల్లవేళలా తోడుగా ఉండాలని పేర్కొన్నారు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.గ్రామాభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాలు



మాత్రమే కాదు, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక విలువలను కూడా పరిరక్షించడం అవసరం,ఆ దిశగా నా సహకారం నిరంతరం కొనసాగుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో .మాజీ జెడ్పిటిసి బాలస్వామి గౌడ్,మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,దేవాలయ కమిటీ చైర్మన్ రామేశ్వరయ్య, స్థానిక నాయకులు కళ్ళు భాస్కర్ రెడ్డి,పాలది శివ కృష్ణ,పాలది పర్శరాములు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.


అక్షిత
బుధవారం 06, మే 2026

# అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** అంగన్వాడి సేవల్లో పారదర్శకతకు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు . మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని 334 మంది అంగన్వాడి టీచర్లకు స్థానిక అంబేద్కర్ కళాభవన్ లో స్మార్ట్ ఫోన్లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి తాను ప్రత్యేక చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.




ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో మొత్తం 334 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, వాటిలో కొన్ని కేంద్రాలకు భవనాల కొరతతో పాటు ఇతర సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఆ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంగన్వాడి సిబ్బంది తమ కేంద్రాలకు సంబంధించిన ఏ సమస్యలైనా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి తెలియజేయాలని, జూన్ నెల నుంచి వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఆయన చెప్పారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మరియు ఎస్వీఎస్ ఆసుపత్రిలో ఉచితంగా ప్రసవం చేసుకోవచ్చని, ప్రసవానంతరం వారికి అవసరమైన యెన్నం హెల్త్ కిట్లు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 1000 యెన్నం హెల్త్ కిట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామస్థులకు తెలియజేయాలని సూచించారు. పేద మరియు బలహీన వర్గాల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అధిక ఖర్చు పెట్టకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం పొందాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలు, బస్తీలలో నివసించే ప్రజలకు ఈ సమాచారం చేరవేయాలని కోరారు. అంగన్వాడి సిబ్బందికి అందజేసిన స్మార్ట్ ఫోన్ల ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే యాప్ ద్వారా పిల్లల హాజరు, వివరాలు రియల్ టైమ్‌లో నమోదు కావడంతో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలంటే ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి గారు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ నిధులతో 17వ వార్డులో నూతన బోర్‌వెల్ పనులు

## మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఆదేశాలతో మున్సిపల్ నిధులతో 17వ వార్డులో నూతన బోర్‌వెల్ పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. అనంతరం బోర్ త్రవ్వకాలలో 4 ఇంచుల నీరు రావడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి , మున్సిపల్ ఏ ఈ శివప్రసాద్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు అందించేందుకు ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ సమన్వయంతో పనిచేస్తున్నాయి.



# భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు పథకాలను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా లేబర్ అధికారి రాజకుమార్

**నాగర్ కర్నూల్, అక్షిత బ్యూరో:** భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు పథకాలను సద్వినియోగం చేయించుకోవాలని జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్ తెలిపారు .మంగళవారం బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశం లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో నమోదు చేసుకున్న కార్మికులకు కొత్తగా ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ విధానంతో చేకూర్చే లబ్ధి. సహజ మరణము బీమా లక్ష నుండి రెండు లక్షల వరకు పెంపు. ప్రమాదవశాత్తు మరణం బీమా ఆరు లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు. 16.50 వేల మంది కార్మికుల లబ్ది పొందడానికి అర్హులు




### కావలసిన డాక్యుమెంట్లు:

దరఖాస్తు చేయు విధానం:-మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి.

### సహజ మరణము:

చనిపోయిన వ్యక్తి గుర్తింపు కార్డు. ఆధార్ కార్డు. ఒరిజినల్ మరణ ధ్రువీకరణ పత్రం. నా మినీ ఆధార్ కార్డు. నా మినీ బ్యాంకు పాస్ పుస్తకం. మొదటి పేజీ బ్యాంక్ స్టేట్మెంట్. ఒరిజినల్. రేషన్ కార్డు .కుటుంబ ధ్రువీకరణ పత్రం.

### ప్రమాదవశాత్తు మరణం:

చనిపోయిన వ్యక్తి టి బి ఓ సి డబ్ల్యు డబ్ల్యు బోర్డు గుర్తింపు కార్డు. ఆధార్ కార్డ్. ఒరిజినల్ మరణ ధ్రువీకరణ పత్రం. పంచనామా. ఎఫ్ఐఆర్ కాపీ. పోస్టుమార్టం రిపోర్ట్. నామిని ఆధార్ కార్డ్. నామిని బ్యాక్ పాస్ పుస్తకం. మొదటి పేజీ బ్యాంకు స్టేట్మెంట్ ఒరిజినల్. రేషన్ కార్డ్. కుటుంబ ధ్రువీకరణ పత్రం. అందజేయాలని తెలిపారు.

### అంగవైకల్య సహాయము:

ఏ) ప్రమాదవశాత్తు పూర్తి శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం.

బి ) ప్రమాదవశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యం కలిగినవారికి నాలుగు లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయబడును. టి బి ఓ సి డబ్ల్యు డబ్ల్యు బోర్డు ఐడి కార్డు. ఆధార్ కార్డు. ఎఫ్ ఐ ఆర్ కాఫీ. ప్రత్యేక అంగవైకల్యం ఐడి కార్డు. పూర్తి రికార్డు అడ్మిట్ డిశ్చార్జి సమ్మరీ. డాక్టర్ సర్టిఫికెట్. బ్యాంకు పాస్ బుక్ మొదటి పేజీ ఒరిజినల్. సమర్పించాలని జిల్లా కార్మిక శాఖ అధికారి రాజకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# పద్మనపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రారంభం

## - గ్రామ సర్పంచ్ శంకర్

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** ప్రతి ఒక్కరూ ఉపాధి పని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచి శంకర్ కూలీలకు సూచించారు. మంగళవారం లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులో ఒండు మట్టి పూడిక తీత కార్యక్రమం చేపట్టారు. వండు మట్టి రైతులు వ్యవసాయ పొలాల్లోకి



కొట్టుకుంటే పంటలు బాగా పండుతాయి అని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు ట్రాక్టర్లకు మట్టిని వేస్తారని. ట్రాక్టర్ల కిరాయి మాత్రమే రైతులు పెట్టుకోవాలని తెలిపారు. ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోసెక్రటరీ బక్కయ్య . మేట్ రాజు పాల్గొనడం జరిగింది.

# పుల్లాయిగూడెంలో సీతారామాలయ మహోత్సవం

## ప్రత్యేక పూజలు, యాగాలతో శాస్త్రోక్త ఏర్పాట్లు పూర్తి

## భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు - క్యూలైన్లు, ప్రసాదం, తాగునీరు సిద్ధం

**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత బ్యూరో:** పాల్వంచ మండలం పుల్లాయిగూడెం గ్రామంలోని శ్రీ సీతారామాలయం ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ భక్తులను ఆకర్షిస్తోంది కొత్తగా నిర్మించిన ఈ సీతారామాలయం శిల్పకళా సౌందర్యంతో ప్రత్యేకంగా నిలుస్తోంది ఆలయ గోపురం నుంచి ప్రాంగణం వరకు విద్యుత్ దీపాలతో అలంకరించగా పూలతోరణాలు రంగవల్లులు ఆలయానికి మరింత శోభను చేకూరుస్తున్నాయి రాత్రివేళల్లో వెలుగుల కాంతిలో ఆలయం అద్భుతంగా మెరిసిపోతోంది ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు యాగాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు







చేశారు యాగశాలలో శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించేందుకు అగ్నికుండాలు సిద్ధంగా ఉంచగా పండితులు వేదమంత్రాల నడుమ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు కూర్చునే ఏర్పాట్లు కల్పించగా తాగునీరు ప్రసాదం పంపిణీ వంటి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంచారు గ్రామస్తులు యువకులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

ఈ ఆలయ ప్రారంభోత్సవం పుల్లాయిగూడెం గ్రామానికి ఆధ్యాత్మికంగా కొత్త ఊపునిచ్చే కార్యక్రమంగా భావిస్తూ పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు ముస్తాబైన శ్రీ సీతారామాలయం ప్రారంభోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవుని ఆశీర్వాదం పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.



# రైతు మేళా ప్రారంభించిన మంత్రులు శ్రీనివాసరెడ్డి,సురేఖ

**వరంగల్,అక్షిత బ్యూరో:** హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాను మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో మేళాను ప్రారంభించారు.



కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్, ఇనుగాల వెంకట్రామ రెడ్డి,వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, హార్టికల్చర్ సెక్రటరీ యాస్మిన్ బాషా, వరంగల్ హన్మకొండ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, జిల్లాల ఆధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి..**

**వికారాబాద్: అక్షిత బ్యూరో:** కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంబించాలని ,రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు , గొనె సంచులు అందుబాటులో ఉంచాలని ,ఇతరమౌళిక సదుపాయాలు



కల్పించాలని తెలిపారు .ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని వెంటనే తూకం వేసి, ఆలస్యం లేకుండా, రైతులు వేచి చూసే పరిస్థితి రాకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వెంకటాచారి,డి ఆర్ డి ఎ శ్రీనివాస్, డి ఎస్ ఓ సుదర్శన్, డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ,వ్యవసాయ అధికారి రాజా రత్నం, మార్కెటింగ్ ఎం డి రియాజ్,మార్కెఫెడ్ రేఖ, డి సి ఓ నాగార్జున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన పిల్లల భవిష్యత్తు మన బాధ్యత

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మన పిల్లలకు నాణ్యమైన విద్య అందించి, వారు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించేలా చేయడం మన అందరి బాధ్యత అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ఘనంగా సన్మానించారు. నియోజకవర్గానికి చెందిన ఆరు గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు చెందిన 38 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో విద్యపై సరైన దృష్టి లేకపోయిందని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి ప్రతి స్కూల్, గురుకులం, హాస్టల్‌ను పరిశీలిస్తూ, అక్కడ అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలోనే ట్రిపుల్ ఐటీ, ఇంజినీరింగ్ కాలేజీలు, లా కాలేజీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి, స్థానిక విద్యార్థులకు సమీపంలోనే నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. “మహబూబ్‌నగర్ విద్యార్థులందరూ వజ్రాల్లాంటి వారు. కష్టపడి చదివితే మీ భవిష్యత్తును మీరు తీర్చిదిద్దుకోవచ్చు. చెడు అలవాట్లు, చెడు స్నేహితుల నుంచి దూరంగా ఉండాలి” అని సూచించారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి, జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు. కేవలం డిగ్రీ మాత్రమే సరిపోదని, ఒక ప్రత్యేక నైపుణ్యం (స్కిల్) ప్రతిఒక్కరికి కూడా అవసరమని పేర్కొన్నారు. అలాగే తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలపై పట్టు సాధించడంతో పాటు, ముఖ్యంగా ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాన్ని అందరూ పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా గైడ్ చేయాలని, తల్లిదండ్రుల స్థానంలో మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. “మన లక్ష్యం ఒక్కటే –



మహబూబ్‌నగర్ ఫస్ట్. ప్రతి విద్యార్థి ముందుండాలి, ప్రతి రంగంలో మన జిల్లా మొదటి స్థానంలో ఉండాలి” అని స్పష్టం చేశారు. గత సంవత్సరం “మహబూబ్‌నగర్ ఫస్ట్” ఆధ్వర్యంలో ఎప్సెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ అందించగా, మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తమను చూసి మరికొందరు కూడా ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కుల గణనలో బీసీలు, మైనారిటీలు విద్యలో వెనుకబడి ఉన్నట్లు వెల్లడైందని, వారిపైన ప్రత్యేక దృష్టి అవసరమని తెలిపారు. మహబూబ్‌నగర్‌కు ఖనిజ సంపదలు లేకపోయినా, విద్య అనే గొప్ప సంపద ఉందని, విద్యార్థులు లక్ష్యాన్ని చేరే వరకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వం కలిసి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ఆల్ మేవా ఫౌండర్ ఫరూఖ్ హుస్సేన్, కార్పొరేటర్ సయ్యద్ మోసిన్, అవేజ్, నాయకులు సంజీవరెడ్డి, మోయిాజ్ డిఎండబ్ల్యుఓ మహ్మద్ ఖయ్యూం, ఆర్ఎల్సి సయ్యద్ బాహోద్దిన్, నిజామోద్దిన్, షేక్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇళ్లకు ముహూర్తం ఫిక్స్

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలోని డ్రైన్లు త్రీఫేజ్ పవర్, ప్రతి ఇంటికి ఎర్తింగ్, కరెంట్ మీటర్లు ఏర్పాటు చేసేలా చూడాలని ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు. ప్రతి ఇంటిపై వాటర్ ట్యాంకులకు నీటిని ఎక్కించి నీటి సరఫరాను పరిశీలించాలని, అలాగే ప్రతి ఇంట్లో వైరింగ్ తో పాటు, ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.అన్ని పనులు వేగంగా పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. బుధవారంలోగా వాటర్ ట్యాంకులను నీటితో నింపడం ,ప్రతి ఇంటికి నీటి సరఫరాను తనిఖీ చేయడం పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రతి ఇంట్లో టాప్ కనెక్షన్ తో పాటు, బల్బులు, ఇతర సౌకర్యాలు చూడాలన్నారు. ఎక్కడా ఓపెన్ డ్రైనేజీ ఉండడం, పైపులు పగిలిపోవడం లేదా భవిష్యత్తులో సమస్యలు వచ్చేలా ఉండకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ ప్రారంభానికి హాజరు కానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లన్నీ చూడాలని, అలాగే ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే సభా వేదిక, ఇతర ఏర్పాట్లను కూడా చేయాలని , అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ ఇన్చార్జ్ ఆర్డిఓ జి.వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, మున్సిపల్, ఇతర అధికారులు ఉన్నారు.

# దివ్యాంగులకు ఉచిత స్కూటీలు - అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జోగిపేట–ఆందోల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని అంగన్వాడీ





కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, ఆయాలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కనబడితే ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. అదేవిధంగా, అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో మంత్రి 10 మంది దివ్యాంగులకు ఉచిత స్కూటీలు, 286 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, దివ్యాంగులు, ఇతరులు పాల్గొన్నారు.

# గీతం సైన్స్ కోర్సుల అడ్మిషన్ల కోసం మే 17న ప్రవేశ పరీక్ష

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్ యూజీ, పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం మే 17న గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్-2026, మూడో దశ)ను నిర్వహించనుంది. ఆసక్తి గల అభ్యర్థులు మే 14వ తేదీలోగా విశ్వవిద్యాలయ అధికారిక పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను ఆన్ లైన్లో సమర్పించవచ్చని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రెజా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.యూజీసీ గుర్తింపుతో పాటు నాక్ ఏంం గ్రేడ్ తో అక్రిడిటేషన్ పొందిన స్కూల్ ఆఫ్ సైన్స్ అంతర్ విభాగ విద్య, అధునాతన పరిశోధనలకు ఒక అగ్రగామి కేంద్రంగా ఆవిర్భవించిందన్నారు.

ప్రపంచవ్యాప్త అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకుల మద్దతుతో, ఆవిష్కరణ, డీప్-టెక్ పరిశోధన, వ్యవస్థాపకతను ప్రోత్సహించే ఒక చైతన్యవంతమైన విద్య వాతావరణాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ అందిస్తోందని తెలిపారు.ఈ స్కూల్ యూజీ స్థాయిలో నాలుగు సంవత్సరాల నిడివి గల బీఎస్సీ కోర్సులను అందిస్తోందన్నారు. బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ లో (ఆనర్స్) కోర్సులతో పాటు, మేనేజ్ మెంట్, సోషల్ సైన్సెస్, డేటా సైన్స్, క్వాంటం కంప్యూటింగ్ లో ఫ్లెక్సిబుల్ మైనర్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు రెండు ప్రధాన వృత్తిపరమైన కోర్సులను కూడా అందజేస్తున్నామన్నారు.

బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, కాగ్నిటివ్ సిస్టమ్స్ (మూడేళ్ల కోర్సు) కంప్యూటింగ్, కాగ్నిటివ్ సైన్సెస్ ను మిళితం చేసే బహుళ విషయక కోర్సని, ఇది కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక తలతో పరిశ్రమ డిమాండ్ కు అనుగుణంగా రూపొందించినట్టు తెలిపారు. ఐదేళ్ల నిడివి గల బి-ఆప్టోమెట్రీ కోర్సును ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో అందిస్తున్నామని, బలమైన క్లినికల్ శిక్షణ, ఉపాధి అవకాశాలతో నైపుణ్యం కలిగిన నేత్ర సంరక్షణ నిపుణులను తయారు చేస్తున్నామన్నారు.ఇక, పీజీ స్థాయిలో, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ (అనలిటికల్, ఆర్గానిక్, ఫార్మాస్యూటికల్ స్పెషలైజేషన్లు), డేటా సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫిజిక్స్ (మెటీరియల్ సైన్స్)లో రెండేళ్ల ఎమ్మెస్సీ కోర్సులను అందిస్తున్నట్టు తెలిపారు. ఫెలోషిప్ మద్దతుతో కూడిన ఫుల్-టైమ్ పీహెచ్.డీ. కోర్సులు కూడా పలు విభాగాలలో అందుబాటులో ఉన్నాయన్నారు.

భవిష్యత్తు-కేంద్రీకృత పాఠ్యప్రణాళికను డాక్టర్ రెజా వివరిస్తూ, ప్రపంచ పారిశ్రామిక అవసరాలను తీర్చడానికి డేటా సైన్స్, క్వాంటం సైన్స్ వంటి అధునాతన రంగాలను ఆయా కోర్సులలో పొందుపరిచామని తెలిపారు. విద్యార్థులు ప్రారంభ దశలోనే పరిశోధన అనుభవాన్ని, రెండో ఏడాది నుంచే ఇంటర్న్ షిప్, ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులతో ముఖాముఖితో ప్రయోజనం పొందుతారన్నారు.ఐఐటీ, సీఎస్ఐఆర్, బాబా అణు పరిశోధనా సంస్థ, డీఆర్డీవో వంటి ప్రముఖ సంస్థలతో పాటు డాక్టర్ రెడ్డీస్, టీసీఎస్ వంటి పారిశ్రామిక దిగ్గజాలతో బలమైన సహకారాలను కొనసాగిస్తూ, పటిష్టమైన పరిశోధనా అవకాశాలను, ప్రాంగణ నియామకాలను అందిస్తున్నట్టు ఆయన వివరించారు. అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులు ఉపకార వేతనాల (స్కాలర్ షిప్పులు)ను అందిస్తున్నామన్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటయ్యే స్కోర్లుతో నేరుగా మే 17న వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు.దరఖాస్తులు, ఇతర వివరాల కోసం ఆ.ఆ.గ్రూఋఎ.వంబను సందర్శించాలని లేదా హెల్ప్ లైన్ 888 498 4000ను సంప్రదించాలని డాక్టర్ రెజా సూచించారు.

# తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా విజయ్ దళపతి మాదిగకి శుభాకాంక్షలు

**బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** భారతదేశ చరిత్రలో ఒక మాదిగ కులానికి చెందిన వ్యక్తి టీవీకే పార్టీ స్వతంత్రంగా రాజకీయ పార్టీ స్థాపించి అత్యధిక స్థానాల్లో గెలుపొంది మంగళవారం తమిళనాడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి చేపడుతున్న మొట్టమొదటి వ్యక్తి విజయ దళపతి మాదిగ కి బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ఒక



ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ సామాజిక వర్గం తెలుగు రాష్ట్రాల్లో ఒక్క బీసీ కూడా ముఖ్యమంత్రి కాలేదని ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా ముందుకు వెళ్లి ముఖ్యమంత్రి కావాలని దానికి అనుగుణంగా బీసీలంతా ఏకతాటిపై పని చేయాలని అప్పుడే రాజ్యాధికారం దక్కించుకొని అనుకున్న ఆశయాలు సాధిస్తామని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అభిప్రాయపడ్డారు.

# విరామమెరగక పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** గడచిన 100 సంవత్సరాలలో దేశ స్వతంత్ర ఉద్యమం నుంచి మొదలుకొని అనేక పోరాటాలలో అలసట లేకుండా నిర్విరామంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న భారత రాజకీయ చరిత్రలో ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ తెలియజేశారు పెద్దకొత్తపల్లి మండలంలోని కల్వకోలు గ్రామంలో 141 వ మే డే సంబరాల్లో ఆయన పాల్గొని అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ దేశంలో అనేక పార్టీలు అధికారం కోసం పుట్టి అధికారం పోగానే కనుమరుగైపోతాయని కానీ సిపిఐ 100 సంవత్సరాల కాలంలో ఒక్కరోజు కూడా అధికారంలో లేకున్నా వందేళ్లు నిటారుగా నిలబడి పీడిత తాడిత ప్రజల సమస్యల విముక్తి పోరాటాలను నిర్వహిస్తుందన్నారు.

దేశ స్వాతంత్ర ఉద్యమంలో తర్వాత జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొని 4500 మంది అమరులను త్యాగాలతో యావన్ తెలంగాణ ప్రజలందరినీ భారత దేశ పౌరులుగా తీర్చిదిద్దిన ఘన చరిత్ర సిపిఐకే దక్కుతుందన్నారు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏనాడు సీట్లు ఓట్లు కోరుకోలేదని అంతరాలు లేని సమాజం కులమత బేధాలు పేద ధనిక ఆడ మగ అనేటువంటి అంతరాలను సమాజం నుంచి తొలగించే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతుంది సిపి అన్నారు మే డే స్ఫూర్తితో కార్మికులు ప్రజలు రైతులు సమాజంలోని సకల ప్రజలందరూ వారి హక్కులను ప్రజలతో కొట్లాడి సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి సిపిఐ మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్వకోలు మాజీ సర్పంచ్ పెబ్బేటి మండల కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాసులు సభలో ప్రసంగించారు గ్రామ



ఉపసర్పంచ్ కురుమయ్య ఎండి యూసుఫ్ పసుపుల గాలి అన్న సుదర్శన్ రెడ్డి ధనుంజయ సంఘం కొండలు శీను బాలయ్య ఏఐటియుసి హమాలీ యూనియన్ నాయకులు వెంకటస్వామి జి వెంకటస్వామి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



# హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఐక్యతతో ముందుకు కొనసాగాలి

**బూరుగుపల్లి హిందూ సమ్మేళనంలో సురేష్ ఆత్మ రామ్ గురూజీ.**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** హిందుత్వం మానవాళిహితమని, ధర్మ రక్షణకు సైనికులై కదలాలని , సంస్కృతి సాంప్రదాయాలను, సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవడానికి హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగాలని ఆధ్యాత్మిక గురువు సురేష్ ఆత్మరామ్ గురూజీ పిలుపునిచ్చారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో జరిగిన హిందూ సమ్మేళనంలో గురూజీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. హిందువు మతతత్వవాది కాదని స్పష్టం చేశారు. మతం వేరు, ధర్మం వేరని, హిందూ ధర్మాన్ని, సంస్కృతిని గ్రహించి ఆచరించాలన్నారు. దేవాలయాలను శక్తివంతం చేయాలని, హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ జిల్లా విభాగ్ బౌద్దిక్ ప్రముఖ్ సామల కిరణ్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్.ఎస్.ఎస్ స్థాపన జరిగిందని తెలిపారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు.

మహిళా వక్త గుత్తుకొండ రామాదేవి మాట్లాడుతూ మహిళలు సంస్కృతి సంప్రదాయం కాపాడాలని కుటుంబ విలువలను గౌరవించాలన్నారు. బాలబాలికలను దేశభక్తి భావాన్ని పెంపొందించాలన్నారు. అనంతరం పూజారులచే నిర్వహించిన హోమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్ర మానికి ముందు వివిధ గ్రామాలకు నుండి వచ్చిన హిందూ భాందవులు కోలాటాలతో ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవహా గుత్తికొండ రాజశేఖర్ జీ, రామడుగు ఖండ కార్యవహా డబుల్ కార్ ప్రవీణ్, లింగాచారి, సమితి కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచ్ లు, దూలం కల్యాణ్, గ్రామాల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గ్రానైట్ మార్కర్స్ యూనియన్ సభ్యులు వెంపటి ఉపేందర్ పాషాల జన్మదిన వేడుకలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా గ్రానైట్ మార్కర్స్ యూనియన్ సభ్యులు వెంపటి ఉపేందర్ పాషా ల జన్మదిన వేడుకలు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్ర సలహాలు సూచనల మేరకు ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ వైస్ ప్రెసిడెంట్ పాషాకి శాలువల తో ఘనంగా సత్కారం చేసి కేక్ చేశారు. గౌరవ అధ్యక్షులు ఉపేంద్ర వైస్ ప్రెసిడెంట్



పాషా ఇద్దరు జన్మదిన సందర్భంగా పెద్ద మనసుతో మూడు అనాధా శ్రమాలకి ఐదు క్వింటాలు రైస్ బ్యాగ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుల వెంపటి వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్ భద్రం మరో వైస్ ప్రెసిడెంట్ గిరి ట్రెజరర్ సైదులు సెక్రటరీ జానీ జాయింట్ సెక్రెటరీ నరసింహారావు హనుమంతు రామ్మూర్తి మాజీ ట్రెజరర్ నవీన్ ఈసీ మెంబర్స్ వడ్లకొండ శీను వెంకటేష్ శ్రీకాంత్ ఫయాజ్ అంజి దిలీప్ దుర్గారావు వీరబాబు రాంబాబు జి రమేష్ అన్వర్ పాషా కార్తీక్ రమేష్ బాబు లక్ష్మణ్ పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సి.ఎచ్ ప్రియాంక ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో శాంతి భద్రతలు,ప్రజా సమస్యల పరిష్కారం,అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై కలెక్టర్‌తో ఎస్పీ చర్చించారు. జిల్లా అభివృద్ధికి పరస్పర సహకారంతో పనిచేయాలని,ప్రజల సంక్షేమం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఇద్దరు అధికారులు అభిప్రాయపడ్డారు.

## క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన బిజెపి సీనియర్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాధర్ ఆధ్వర్యంలో హాజిపల్లి ప్రీమియం లీగ్ 2 క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ




క్రికెట్ పోటీలు ముగింపు సందర్భంగా క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానోత్సవానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్ హాజరై బహుమతులు మరియు క్యాష్ ప్రైజ్ ప్రధానం చేయడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు క్రీడలు కూడ ఎంతో అవసరం అని అన్నారు. క్రీడలు ఆనందం, ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక బలాన్ని చేకూరస్తాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న ఉపసర్పంచ్ గంగాధర్ ను విష్ణువర్ధన్ రెడ్డి గారు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చించొటి కుమార్, శశిధర్, నవీన్, రాజు, హరినాథ్, విష్ణు, నరేందర్, రాఘవేందర్, అంజి, మహేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

## దేవుల్ తీర్మలాపూర్‌లో ఐకేపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

### పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం దేవుళ్ తిరుమలాపూర్ గ్రామములో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించరు. మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ యాసంగి రబి వరి పంటకు ఏ గ్రేడ్ రకానికి క్వింటాలు ధర 2389/- సాధారణ రకానికి క్వింటాలుకు ధర 2369/- , ప్రతి రైతు ఆధార్ కి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా లింక్ కలిగి ఉండాలి, అలాగే రైతులు సకాలంలో వరికొతలు తొందరగా కోసి పంటను ఆరబెట్టి



ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరినారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ పిల్లి పల్లవి శేఖర్ ,పెద్దకొత్తపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్యక్షులు వి. సత్యం, నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మొట్టే కుర్మయ్య, ఉప సర్పంచ్ లు కల్పన మార్కండయ్య, కొత్త రవీందర్ రెడ్డి, బై రాముడు, మాజీ ఎంపీటీసీ లు డి రవికుమార్, ప్రతాప్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లుమేకల మల్లేష్, శ్రీనివాసులు, ఐకేపి సి సి ఇందిరా, గ్రామ రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# విట్జీ అకాడమీ రాణిస్తుంది...ర్యాంకుల పంట పండిస్తుంది

### షాద్ నగర్ పట్టణానికే అకాడమీ తలమానికంగా నిలుస్తుంది

### అకాడమీకి అండగా ప్రభుత్వం

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో యువ విద్యావేత్తలు ప్రారంభించిన విట్జీ ఐఐటీ,నీట్,సీఏ అకాడమీ విజయవంతం అవుతుందని రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్,పొరుగున ఉన్న రంగారెడ్డి,మేడ్చెల్ జిల్లాల్లో ఇప్పటికే నిర్వహిస్తున్న కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా, తలదన్నే విధంగా షాద్ నగర్ పట్టణంలో యువ విద్యా వేత్తలు విట్జీ ఐఐటి,నీట్,సీఏ అకాడమీ పేరుతో శిక్షణ సంస్థను ప్రారంభించి స్థానిక విద్యార్థులకు ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటీ),ప్రభుత్వ,ప్రయివేట్ మెడికల్,డెంటల్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే నీట్ పరిక్షలకు అనుగుణంగా అత్యుత్తమ శిక్షణ ఇచ్చి విద్యార్థులను గొప్పగా తీర్చి దిద్దాలన్న ప్రయత్నం విజయవంతం అవుతుందని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేస్తున్న విట్జీ అకాడమీ బ్రోచర్‌ను నలుగురు మంత్రులు మంగళవారం హైదరా బాద్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న మండలాలు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఈ అకాడమీ లో ప్రవేశం పొంది తమ భవిష్యత్తును బంగారు మయంగా తీర్చి దిద్దుకోవాలని మంత్రులు కోరారు.ఎన్నో వ్యయప్రయాసలకు లోనై హైదరాబాద్ కు పోటీగా ఐఐటీ ,నీట్ ,సీఏ కోర్సులకు అలాగే రెండేళ్ళ ఇంటర్మీడియట్‌కు అవసరమైన శిక్షణ సదరు అకాడమీ సభ్యులు ఇస్తుండడం ఎంతో అభినందనీయమని మంత్రులు కొనియాడారు.ఐఐటీ,నీట్,ఎప్‌సెట్‌తో పాటు ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలన్న అకాడమీ యాజమాన్య సంఘం సభ్యులను మంత్రులు అభినందించారు. షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విట్జీ అకాడమీ స్థానికంగా ఉన్న జూనియర్ కళాశాలలకన్నా మిన్నగా విద్యార్థులను తీర్చి దిద్దుతుందన్న విశ్వాసం తమకు ఉందన్న మంత్రులు ఈ తరహా అకాడమీ,శిక్షణా కేంద్రాల యాజమాన్యాలకు తమ ప్రభుత్వం పూర్తిగా అండగా నిలబడు తుందని హామీ ఇచ్చారు.ఐఐటీ,నీట్,సీఏ కోర్సుల్లో ప్రవేశానికి తెలంగాణ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలుస్తున్నారని వచ్చే రెండేళ్లలో విట్జీ అకాడమీలో చదివిన విద్యార్థుకు సైతం జాతీయ స్థాయి ర్యాంకుల సాధనకు పోటీ పడి విజయం సాధిస్తారన్న నమ్మకం,విశ్వాసం తమకుందని మంత్రులు చెప్పారు. మంత్రులను కలిసిన వారిలో అకాడమీ ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,యోగేందర్,దేవేందర్ లు ఉన్నారు.

## సెప్టిక్ షాక్తో మల్టీ ఆర్గన్ డిస్ఫంక్షన్ అక్యుట్ కిడ్నీ ఇంజరీ కేసును విజయవంతంగా నిర్వహించిన మలక్ పేట యశోదా ఆసుపత్రిలో వైద్యబృందం

**ఖమ్మం /అక్షిత బ్యూరో:**

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్ పేట యశోదా హాస్పిటల్ మూత్రపిండ వ్యాధుల వైద్యనిపుణులు డాక్టర్ చేతన్ వీరమనేని మాట్లాడుతూ ఇటీవలే ఖమ్మం జిల్లాకు చెందిన కోతపల్లి మంగమ్మ (51 ) డయాబెటిక్ హైపర్ టెన్షన్ ఉన్న రోగి తీవ్రమైన స్థితిలో ఆస్పత్రిలో చేరారు.ఆమెకు కమ్యూనిటీ ఆక్వైర్డ్ న్యూమోనియా తో పాటు సెప్టిక్ షాక్ మరియు మల్టీ ఆర్గన్ డిస్ఫంక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయింది.కాళ్లలో వాపు తీవ్ర శ్వాస ఇబ్బంది మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో వచ్చారు.ఇది కిడ్నీ పనితీరు అకస్మికంగా దెబ్బతిన్నట్లు సూచించింది.అక్యుట్ కిడ్నీ ఇంజరి అనేది తీవ్రమైన మరియు ప్రాణాపాయ స్థితికి దారితీసే వ్యాధి.ఇది ఎక్కువగా తీవ్రమైన ఇన్ఫెక్షన్లు ముఖ్యంగా సెప్సిస్లో కలిసి కనిపిస్తుంది.ఇన్ఫెక్షన్ సెప్టిక్ షాక్ గా మారితే మల్టీ ఆర్ధన్ డిస్ఫంక్షన్ సింద్రోమ్ ఏర్పడి కిడ్నీలు సహా ముఖ్య అవయవాలపై ప్రభావం చూపుతుంది.ప్రారంభ దశలో గుర్తించి సరైన చికిత్స అందిస్తే ఇది నియంత్రించవచ్చు. అలస్యమైతే అవయవ వైఫల్యం పెరిగి డయాలిసిసిపై ఆధారపడే పరిస్థితి లేదా మరణానికి కూడా దారితీసే ప్రమాదం ఉంటుంది.డెసిల్ రిప్లేస్ మెంట్ థెరపీ(ఆక్సిడల్స్ ఫిల్టర్) నిర్వహించి అనంతరం 2 సార్లు స్లీడ్ డయాలిసిస్ చేసాము. శ్వాస సంబంధిత చికిత్స ఊపిరితిత్తుల చుట్టూ చేరిన నీరు నిమోనియా ఇన్ఫెక్షను శక్తివంతమైన యాంటీబయోటిక్స్ ద్వారా అదుపులోకి వచ్చింది. గుండె పనితీరు పర్యవేక్షణ అక్యూట్ డీ కంపెన్సేటెడ్ హార్ట్ ఫెయిల్యూర్ కు చికిత్స




అందించాము.సంక్లిష్ట లక్షణాల నియంత్రణ మూత్రంలో రక్తం పడటం హిమాచూరియా హీమోప్టెసిస్ వంటి క్లిష్టమైన సమస్యలకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక చికిత్స చేసి నయం చేశామని పేర్కొన్నారు.ఈ కేసులో మలక్ పేట యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక నెఫ్రాలజీ సేవలు ఖచ్చితమైన నిర్ధారణ సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో పాటు ఊపిరితిత్తులు గుండెకు సంబంధించిన సంక్లిష్ట సమస్యలను సకాలంలో గుర్తించి సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా అత్యవసర పరిస్థితులను కూడా విజయవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని ఆసుపత్రి చాటిచెప్పిందని అత్యాధునిక డయాలసిస్ సదుపాయాలు నిపుణులైన వైద్య బృందం ఈ విజయానికి కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు.

## మేడిపూర్ గ్రామంలో ఉపాధి పనుల పరిశీలన

### తాడూరు ఎంపీడీవో ఆంజనేయులు

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తాడూరు మండల పరిధిలోని మేడిపూరు గ్రామంలో ఉపాధి హామీ పనులు పరిశీలన మంగళవారం ఎంపీడీవో ఆంజనేయులు చేశారు. ఈ సందర్భంగా కూలీలతో వారు మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు కూడా ఉపాధి పనిలో పాల్గొని పని చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇతర వలసలు వెళ్లకుండా స్థానికంగా ఉపాధి పనులు చేస్తూ మరియు వ్యవసాయ పనులు చేసుకొని జీవనం కొనసాగించాలని ఉపాధి హామీ పథకం అందుబాటులో ఉంచిందని అన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి. ఏపీవో. ఫీల్డ్ అసిస్టెంట్. టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.







# కొత్తూరు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### రూ.కోటి 30 లక్షలతో ఐమాక్స్ లైట్లు,పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శంకర్

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా.. ఆదర్శంగా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీలో చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి నిధుల నుండి రూ.80 లక్షలతో పార్క్ అభివృద్ధి పనులకు,రూ.50 లక్షలతో కొత్తూరు మునిసిపాలిటీలో ఐమాక్స్ లైట్ల పనులకు చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మునిసిపాలిటీ సాధారణ సమావేశంలో పాల్గొని పలు అభివృద్ధి పనులపై,మరియు వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ ఏఈ నరేష్,టౌన్ ప్లానింగ్ అధికారి హబీబున్నిసా,కౌన్సిలర్స్ పి మాధవి గోపాల్,సి చంద్రకళ రాజేందర్ గౌడ్,కోస్గి శ్రీనివాస్,పి సోమ్లా నాయక్,జె అనిత శ్రీనివాస్,వి హేమ దేవేందర్ ముదిరాజ్,మాదారం నర్సింహ,బి ప్రసన్నలత యాదయ్య, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,మాజీ మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి,జంగ నరసింహ,కర్రోళ్ల సురేందర్,ఎమ్మె సత్తయ్య, ఆంజనేయులు గౌడ్,చిల్కమర్రి నరసింహ,తిగాపూర్ ఆంజనేయులు, అంజి నాయక్,నరసింహ గౌడ్,సుమన్,మునిసిపల్ మేనేజర్లు, సీనియర్ అసిస్టెంట్లు,జూనియర్ అసిస్టెంట్ లు,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బి.టి.రోడ్డు పనులు పరిశీలన

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల నుండి గన్యాగుల గ్రామం వరకు జరుగుతున్న బి. టి రోడ్డు పనులను పరిశీలిస్తున్న మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వెన్నచర్ల గ్రామం నుండి గన్యాగుల వెళ్లే దారి పూర్తిగా బంద్ కావడంతో గ్రామ రైతులకు వ్యవసాయ పొలాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఇబ్బంది ఉన్న సందర్భంగా రైతులందరూ మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్లిన వెంబడే రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు దాదాపుగా మూడు కోట్లపై చిలుకు బడ్జెట్ శాంక్షన్ చేపించడం జరిగింది. ఆ యొక్క



పనులు మొదలైనందున ఈరోజు ఉదయం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పనులను పరిశీలించి నాణ్యత ఎక్కడ కుడా లోపం లేకుండా రోడ్డు నిర్మాణం జరగాలని రోడ్డు కాంట్రాక్టర్ తో మాట్లాడడం జరిగింది. అలాగే గ్రామ రైతులందరూ రోడ్డు పనులకు పూర్తి సహకారం అందించాలని ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా వార్డు మెంబెర్ ఓర్సు నాగమ్మ చిన్న సుల్తాన్, కారోబార్ భాస్కర్, వంగ లింగస్వామి గౌడ్, బండారి రాముడు, మన్నే రాజా రెడ్డి, డి రవి, జి ఎల్లయ్య, సుక్క కర్రెన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మానవ హక్కులపై షార్ట్ ఫిల్మ్ పోటిలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:** జిల్లాలో ఆసక్తి కలిగిన వారు మనవ హక్కుల పై షార్ట్ ఫిల్మ్ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను జూన్ 30 వరకు సమర్పించాలని కలెక్టర్ హరిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ మనవ హక్కుల కమిషన్ ఆద్వర్యంలో 2026 సంవత్సరానికి షార్ట్ ఫిల్మ్ పోటిలకు దేశ పౌరుల నుండి ఆన్‌లైన్ ద్వారా ఎంట్రిలను ఆహ్వానించిందని, కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ పోటీలకు వయస్సు తో సంబంధం లేదన్నారు. ఆసక్తి కలిగిన వారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోటిలలో వేజేతలకు ప్రధమ బహుమతి 2 లక్షలు, ద్వితీయ బహుమతి లక్ష యాభై వేలు, తృతీయ బహుమతి లక్ష రూపాయలు, వుందని తెలిపారు. ఆసక్తి



కలవారు జూన్ 30 లోపు తమ ఎంట్రిలను google drive ద్వారా hhrcshortfilm@gmail.comకి పంపిం చాలని కలెక్టర్ తెలిపారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్

### ఓపెన్ జిమ్ములను ప్రారంభించిన

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**

నగర ప్రజల ఆరోగ్యం, శారీరక దృఢత్వానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో గల 4,53 డివిజన్లలో పర్యటించారు. 53 వ డివిజన్ ఖార్కనగడ్డ, 4 వ డివిజన్ దుర్శేడ్ లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పోరేటర్లు కొంపెల్లి స్వేతా రమన్, రవీంధర్ తో కలిసి కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ నాల్కో కు చెందిన సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన రెండు ఓపెన్ జిమ్ములను మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఏర్పాటు చేసిన అధ్యాధునిక ఓపెన్ జిమ్ము పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు నిచ్చిన "ఫిట్ ఇండియా" స్ఫూర్తితో నగరపాలక సంస్థ పరిదిలో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగర ప్రజలు తమ జీవన శైలీలో వ్యాయామం ఒక భాగం చేస్కోవాలని పిలుపు నిచ్చారు. యువత ఫిట్ ఇండియా ను స్ఫూర్తిగా తీస్కోని తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలన్నారు. వ్యాయామాన్ని



అలవాటుగా మార్చుకొని శారీరక ధారుఢ్యం పెంచుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఓపెన్ జిమ్ముల సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఓపెన్ జిమ్ములను సద్వినియోగం చేస్కోని.. మీ ఆరోగ్యం కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. నగర అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పేరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, సోమిడి వేణు, మేకల వెంకటేష్, గాజ రమ శివరాం, ఎన్నం లక్ష్మి ప్రకాష్, బీజేపి నాయకులు సంగప్ప, పలువురు కార్యకర్తలు, స్థానిక డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలి

### గుంతకోడూరులో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఫీడర్ ఛానల్ పూడికతీత పనుల్లో నాణ్యత పాటించాలి

### క్షేత్రస్థాయిలో ఉపాధి పనుల పురోగతిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:**

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూర్ మండలంలోని గుంతకోడూరు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో కొనసాగుతున్న ఫీడర్ ఛానల్ పుడికల తీసే పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలతో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలు, పనుల స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు.

వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనులకు వచ్చే ప్రజలు ఉదయం 6 గంటలకే పనిస్థలానికి చేదుకోవాల ని, కొంతమంది కూలీలు గుట్కా, తంబాకు వంటి హాని కలిగించే పదార్థాలను తీసుకుంటున్న అంశాన్ని గుర్తించిన కలెక్టర్ , వాటి వల్ల జరిగే అనార్థాలను కూలీలకు వివరించారు. అలాంటి హానికరమైన వాటి దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

పని ప్రదేశంలో జరుగుతున్న తవ్వకాలు, మట్టిపనులు, కాలువ విస్తరణ పనులను పరిశీలించారు. పనుల నాణ్యత, సాంకేతిక ప్రమాణాలు, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను ప్రశ్నిం చారు. పనులు సమయానికి పూర్తి చేయడంలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కలెక్టర్ చర్చిస్తూ, వారికి కేటాయిస్తున్న పని దినాలు సరిపోతున్నాయా, వేతనాలు సమయానికి అందుతున్నాయా, పనిస్థలంలో తాగునీరు, నీడ వంటి ప్రాథమిక



సదుపాయాలు ఉన్నాయా అనే అంశాలను కూడా కలెక్టర్ తెలుసుకున్నారు. కూలీల వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం జరగకుండా, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కూలీలకు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా స్థిరమైన ఆదాయం లభించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు అందువల్ల ప్రతి కూలీకి న్యాయమైన వేతనం, తగిన పని దినాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ఫీడర్ ఛానల్ పనులు పూర్తయ్యాక గ్రామంలో చేపట్టబోయే పనులపై ప్రణాళికలు పొందించుకొని కూలీలకు అనువుగా పనులు కేటాయించాలని, పనుల నమోదులు, హాజరు వివరాలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేస్తే గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు.

జిల్లా కలెక్టర్ వెంట పీడీ డిఆర్డీవో చిన్న ఓబులేసు మండల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు .